శ్రీ మద్భగవద్గీత
(పంచమ ముద్రణము)
వ్యాఖ్యాత
శ్రీ కాశీనాదుని నాగేశ్వరరావు
పంతులు
వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-8-0
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

ఆంధ్రపత్రిక

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

The Andhra Patrika, Madras. } Regd No M. 1118 Vol 36 No 341 FRIDAY 17th MARCH 1950 వెలఒకణా { Founder: K. NageswaraRao

ఆంధ్రరాష్ట్ర సమస్యకు స్వస్తి: రాష్ట్రప్రభుత్వానికి భారతప్రభుత్వ లేఖ

ఆర్థికాభ్యుదయ సాధనలో ప్రజా సహకారం

ఏప్రిల్ 25 న ఢిల్లీలో ప్రధానుల కాంగ్రెస్ అధ్యక్షుల సభ: రాష్ట్రపతి ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 15: రాష్ట్ర కాంగ్రెసు కమిటీల అధ్యక్షులనూ రాష్ట్ర ప్రభుత్వాల ప్రధానమంత్రులనూ ఏప్రిల్ 25, 26 వ తేదీలలో కాంగ్రెసు అధ్యక్షుడు సమావేశ పరుస్తాడని తెలుస్తున్నది. గడచిన ఫిబ్రవరిలో కాంగ్రెసు కార్యవర్గంచేసిన తీర్మానాన్ని అనుసరించి పంచవర్ష ఆర్థిక ప్రణాళిక ఒకటి ఈ సమావేశంలో తయారు చేయబడుతుంది.

నేషనల్ ప్లానింగు కమీషను అధ్యక్షుడూ ప్రధానమంత్రి అయిన పండిట్ జవహర్లాల్ నెహ్రూకూడా సమావేశంలో పాల్గొనగలడని తెలుస్తున్నది.

దీర్ఘకాలిక, స్వల్పకాలిక పథకాలను ఏ విధంగా తయారు చేయాలో సూచించవలసిందని కోరుతూ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావ్ దేవ్ గారు వివిధ రాష్ట్రాల ప్రధాన మంత్రులకు ఒక సర్క్యులర్ జారీచేశారు.

ఆ సర్క్యులర్‌లో ఇలా వున్నది — "స్వల్పకాలిక పథకం దీర్ఘకాలిక పథకానికి, దీర్ఘకాలికపథకం జయపూర్ తీర్మానంలోను సూత్ర రాజ్యాంగంలోను చెప్పిన పరిపుష్ట సహకార ప్రజాస్వామ్య రాజ్యస్థాపన అనే లక్ష్యసాధనకూ అనుబంధితమై ఉండాలి. మనం చేసే పంచవర్ష ప్రణాళిక మన ఎన్నికల ప్రణాళికగా కూడా ఉపయోగపడుతుంది. పాధ్యాపాధ్యతలన్నిటినీ జాగ్రత్తగా గమనించి సవ్యమైన కార్యక్రమం ఒకటి తయారు చేయాలి"

పండిట్ జవహర్లాల్ నెహ్రూతో సంప్రతించిన మీదట సమావేశం ఏప్రిల్ 25, 26 వ తేదీలలో జరగాలని నిర్ణయించబడింది రాష్ట్రపతి మరికొన్ని రోజులు అయినతర్వాత ఆహ్వానాలు పంపుతారు ప్రజా సహకారం ఈ కార్యక్రమ నిర్వహణలో అత్యావశ్యకం. దీన్ని సాధించటం ఎలాగో మీరు ముఖ్యంగా సూచించాలి. ఆ యా విషయాలమీద మీ సూచనలను స్వీకరించ అందజేయవలెనని కోరుతున్నాను సమావేశానికి ముందుగానే సబ్ కమిటీ సభ్యులు మీ ప్రతిపాదనలను పరిశీలిస్తే, పని సులభం అవుతుంది" రాష్ట్ర కాంగ్రెసు కమిటీల అధ్యక్షులకు కూడా ఈ విధమైన సర్క్యులరే పంపబడింది

లాయకాలీ పిల్లికూనలు రెండు స్వాధీనం

శికంద్రాబాద్, మార్చి 15 ఇటీవల గృహనిర్బంధంనుండితప్పించుకొని పోయిన హైద్రాబాదు పూర్వపు ప్రధాని మీర్ లాయకాలీకి చెందిన రెండు గేదెలను, రెండు దూడలను, రెండు పిల్లికూనలను కాందిశీక ఆస్తి అజమాయిషీదారు స్వాధీనం చేసుకొన్నారని తెలుస్తున్నది వేగంపేటలో ఉన్న అతని భవనమే కాకుండా హైదరాబాదులో ఆక్రమించిన యింకొన్ని ఆస్తులు, చేగం లాయకాలీకి చెందిన ఆస్తులనుకూడ కాందిశీక ఆస్తి అజమాయిషీదారు స్వాధీనం చేసుకొన్నాడని తెలుస్తున్నది అతని భూములకు సంబంధించిన దస్తావేజులు యింకొకచోట నున్నది అతని భవనంలో వదలి వేయబడిన మూడు కార్లు, పాలూను, మొదలైనవాటినికూడ అజమాయిషీదారు స్వాధీనం చేసుకొన్నారట

మద్రాసు అసెంబ్లీ సభ్యులకు సంగ్రహ పాఠం సమర్పణ

ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి అనువైన పరిస్థితులు ఏర్పడలేదని స్పష్టీకరణ

మదరాసు, మార్చి 16 ఆంధ్ర రాష్ట్రంగూర్చి కేంద్రప్రభుత్వం వారు మదరాసు ప్రభుత్వానికి పంపిన జవాబుయొక్క యీ దిగువ సంగ్రహం, నేడు అసెంబ్లీలో సభ్యులకు అందజేయబడెను.

1949 నవంబరు 16 వ తేదీన కాంగ్రెసు వర్కింగు కమిటీవారు గావించిన తీర్మానాన్ననుసరించి ఇండియా ప్రభుత్వం వారు ఆంధ్రరాష్ట్రం నిర్మించుటకు సిద్ధపడినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు జయపురం కాంగ్రెసు నియమించిన భాషారాష్ట్ర ఉపసంఘం నివేదిక ననుసరించి తమిళవాడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘముల ఒడంబడికనుగూర్చి ఆ తీర్మానంలో పేర్కొనబడెను ప్రస్తుత చేత పరిస్థితులలో భాషారాష్ట్ర విభజనకు యీ సంఘంవారు యిష్టపడకున్నను, ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమునకు యితర రాష్ట్రముల విషయంలోకన్న యొక్కువ అనుకూలత ఉన్నందున, తాము సూచించిన ముఖ్య సూత్రములకు భిన్నంకాకుండా యీ దిగువ మూడు మరతుల ప్రకారం ఆంధ్రరాష్ట్రం యేర్పాటుచేయవచ్చునని: (1) ఆంధ్రరాష్ట్రం కోరేవారు మదరాసు నగరంపై హక్కులు వదలుకోవలెనియు, (2) మదరాసు రాష్ట్రంలో చేరియున్న అన్ని భాగాలవారి అనుమతిపైని మాతర రాష్ట్రం నిర్మింపబడవలెను. (3) ఒండొరుల అంగీకారంపై యేర్పడి విశ్వసనీయమైన సరిహద్దులు నూతనరాష్ట్రమునకు ఉండవలెను ఈ మూడు మరతులు ఇరువారలేదని ముఖ్యసంస్థలు గావించిన తీర్మానాలనుబట్టి ప్రముఖుల విన్నపాలనుబట్టి తెలియగలదు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం తీర్మానం విభజన సంఘంవారి అధిక సంఖ్యా నివేదికయందలి రాష్ట్ర ముఖ్యపట్టంగూర్చి ఆర్థిక విభజనగూర్చి ఏకీభవించలేదు. కర్ణాటక రాష్ట్ర కాంగ్రెసు సంఘం బళ్ళారిజిల్లా విభజనకు అంగీకరించలేదు. టి ప్రకాశం, ఎస్ వి. రామమూర్తిగార్లు విన్నపములందిరి.

నూతనరాష్ట్ర ఆర్థికస్థితి

1948-49 సం॥ అంచనాల ప్రకారం ఆంధ్ర రాష్ట్రము సకు రూ 2 కోట్లు లోటు వచ్చునని యు, మదరాసు నగరం నుండి వ్యాపారం క్రొత్త రాష్ట్రమునకు మరలినచో యీ లోటు 1 కోటికి తగ్గవచ్చునియు, మదరాసు ప్రభుత్వం వారు సూచించిరి. ఖర్చులు పోను ఆస్తులు ఆంధ్రకు రూ 10 కోట్లుండునని యు అది బడ్జెటులోటులను పరిహరించుటకు సరిపోవునని రి నూతన రాష్ట్రం నిర్మించినంత మాత్రముకే, వ్యాపారం అటు మరలి రాబడి హెచ్చునని కేంద్ర ప్రభుత్వం వారు నమ్మజాలకున్నారు ఇతర అంచనాలు కూడ కేంద్ర ప్రభుత్వం వారు అంగీకరింప జాలకున్నారు అనేవన రాబడి పన్నులోని భాగం యిప్పటికన్నా తగ్గవలదని అది ఆంధ్రకు జనసంఖ్యను బట్టి ఒప్పుకబడునని యు, పొగాకు పన్ను రాబడి క్రింద ఆంధ్ర విభాగం యెక్కువ వచ్చునని గాని రాష్ట్ర ప్రభుత్వం వారి సూచనలు అంగీకరింప జాలకున్నారు అంతేకన్న నూతన రాష్ట్ర ముఖ్యపట్ట నిర్మాణానికి డబ్బు చూపలేదు, అందుకు ఋణం చేసినచో అది తీర్చేందుకు యేర్పాటులు చూపాలి కనుక నూతన రాష్ట్రానికి లోటు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన రూ 2 కోట్లకు మించియుండునని ఇండియా ప్రభుత్వంవారు అభిప్రాయ పడు

(2-వ పేజీ చూడుము)

బెంగాల్ గవర్నర్‌తో పండితనెహ్రూ చర్చ

కలకత్తా, మార్చి 16 రా. బెంగాల్ పరిస్థితి విషయమై చర్చించటానికి కలకత్తా వచ్చియున్న ప్రధాని నెహ్రూ నేడు 2½ గంటలసేపు పశ్చిమ బెంగాల్ గవర్నర్ కట్జూ, ముఖ్యమంత్రి రాయ్‌లతో చర్చించారు,

నిన్న మధ్యాహ్నం కుడిక నెహ్రూ భారత ప్రభుత్వ పునరావాస శాఖోద్యోగులతోనూ, ముఖ్యమంత్రి రాయ్‌తోనూ సంప్రదింపులు జరిపారు అనంతరం పి సి ఘోష్ మంత్రివర్గంకంద కాంతి సంఘం తరఫునుండి వచ్చిన ఒక రాయబారవర్గాన్ని కూడా కలుసుకున్నారు. ఉత్తర కలకత్తా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మరొక రాయబారవర్గంకూడా అయన్ను కలుసుకున్నది బెంగాల్ ప్రాంత సేనాని మేజర్ జనరల్ రాయ్‌కూడా పండిత నెహ్రూను కలుసుకున్నాడు.

ఒరిస్సా గవర్నర్ ఆసఫ్‌అలీ రాష్ట్ర గవర్నర్ల సమావేశానికై ఢిల్లీ వెడుతూ నిన్న కలకత్తాలో ప్రధాని నెహ్రూతో కొంతసేపు సంప్రదించాడు.

ఇండియాలో పోర్చుగీస్ భూభాగాల భవిష్యత్తు

లిస్బన్ ప్రభుత్వానికి ఇండియా లేఖ

న్యూఢిల్లీ, మార్చి 15 భారతదేశంలో పోర్చుగీస్ భూభాగాల భవిష్యత్తు విషయమై పోర్చుగీసు ప్రభుత్వానికి భారత ప్రభుత్వం ఒక లేఖ పంపినట్లు తెలియవచ్చినది పోర్చుగల్‌లోఉన్న భారత రాయబారి ఎ. వి. మీనన్ పోర్చుగీసు విదేశాంగశాఖోద్యోగులతో జరిపిన చర్చలతర్వాత పంపాలనే యీ లేఖ పంపబడినదట. ప్రస్తుతం ప్రభుత్వం భారతదేశంలో తమ భూభాగాల భవిష్యత్తును నిర్ణయించుటకు అనుసరించిన పద్ధతులనే, పోర్చుగీసు ప్రభుత్వంకూడా అనుసరించుట వాంఛనీయమని భారత రాయబారి మీనన్, పోర్చుగీసు అధికారులకు స్పష్టంచేసినట్లు తెలియవచ్చినది

ఈ లేఖకు పోర్చుగీసు ప్రభుత్వం త్వరలోనే సమాధానం పంపవచ్చు

భారతదేశంలో పోర్చుగీసు స్థావరములు, యిటీవల తరచు భారత పార్లమెంటులో ప్రస్తావనకు వస్తున్నవి ఎప్పటికైనా గోవా భారత యూనియన్‌లో చేరితీరవలసినదే కనుక యిటీవలే భారతప్రధాని ఒకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

భారతదేశంలో విదేశ భూభాగాల విషయమై భారతప్రభుత్వ విధానమేమిటో, జయపూర్ కాంగ్రెస్ తీర్మానంలో స్పష్టంగా పేర్కొనబడింది

పోర్చుగీసు భూభాగం విషయమై భారతప్రభుత్వ కోర్కెకు, పోర్చుగల్ ప్రజాభిప్రాయం విరుద్ధంగాఉన్నట్లు పత్రికలలో ప్రచురితమయ్యే సమాచారమును బట్టి తెలుస్తున్నది అయితే ఆఫ్రికాఖండంలో అధికారాన్ని త్యజించుటలో, బ్రిటన్, హాలండ్‌లను, పోర్చుగల్ తాదాగాంగా గైకొనగలదని యిక్కడ అనుకొంటున్నారు.

కరాచీలో లాయకాలీ

కరాచీ, మార్చి 16 ఇటీవల యింటి నిర్బంధంనుండి తప్పించుకొని పారిపోయిన హైద్రాబాద్ పూర్వపు ప్రధాని మీర్ లాయకాలీ కరాచీ, తీవ్రోష్ణస్థితి తన పరిపడవందున, ఆరోగ్యం నిమిత్తమై ఒక ఆరోగ్యశేంద్రానికి వెళ్ళినట్లు తెలుస్తున్నది. పతం రోజులఅనంతరం అతను కరాచీ తిరిగి రావచ్చుననికూడ తెలుస్తున్నది అతనిపుటుంబం ప్రస్తుతం యిక్కడే ఉన్నట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది. కాని అధికారవర్గాలమాత్రం యీ విషయమై మౌనం వహించియున్నవి.

మీర్ లాయకాలీ మార్చి 4 వ తేదీన మామూలు ప్రయాణీకుల దుస్తులలోనే బొంబాయినుండి కరాచీకి ప్రయాణించినట్లు ఇక్కడి అత్యున్నత అధికారవర్గాలు నేడు ధ్రువపరిచారు

సుహ్మవ్యాలీ అనే దొంగపేరు పెట్టుకుని పాకిస్థాన్ అధికారులిచ్చిన పర్మిట్‌ను పుచ్చుకుని లాయకాలీ పరారీ అయ్యాడని, అతనిభార్య, కొడుకు కుమార్తెలుకూడామారుపేర్లు పెట్టుకుని బొంబాయినుండి ఓడలో వచ్చారని కూడ వారు చెబుతున్నారు

కమ్యూనిస్టు చైనా విస్తరణ విధానాన్ని అనుసరిస్తే-

చైనాప్రజలకు ప్రమాదకరమని డీన్ ఎచిసన్ హెచ్చరిక

శాన్‌ఫ్రాన్సిస్కో, మార్చి 15 కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం తమ సరిహద్దులను దాటి దురాక్రమణకూ, విద్రోహచర్యకూ పూనుకుంటే, అది చైనా ప్రజలకు తీవ్రకష్టాలను కలిగిస్తుందీ," అని అమెరికా విదేశాంగమంత్రి ఎచిసన్ నేడిక్కడ హెచ్చరించాడు.

ఇక్కడ కామన్‌వెల్త్ క్లబ్బులో ఆసియాలో అమెరికా అనుసరించే విధానాన్ని వివరిస్తూ ఎచిసన్ పై హెచ్చరికను చేశాడు తన ప్రసంగంలో ఆతడీ విధంగా అంశాలను కూడా పేర్కొన్నాడు

"చైనా ప్రజలమీద దురాక్రమణ చేయాలన్న ఉద్దేశం అమెరికాకు లేదు ప్రస్తుతం వాళ్లు సోవియట్ ప్రాబల్యానికి లోను కావటానికి కారణం నిర్బంధమే కాని వారి ఇష్ట ప్రకారంగా లోను కాలేదని అమెరికాకు తెలుసు అమెరికా ప్రజలు ఎల్లప్పుడూ చైనా ప్రజలకు మిత్రులుగానే ఉంటారు

అయితే కమ్యూనిస్టులు ఇతర బలహీన ప్రాంతాలలోని స్థరించటానికి చైనాను స్థావరంగా ఉపయోగించే అవకాశం ఉన్నది

చైనాతో వ్యాపారం కొనసాగించటానికి అమెరికా సిద్ధంగానే ఉన్నది అయితే వాళ్లకు, విమానాలకు, వ్యాపారస్తులకు రక్షణ ఉండాలి కాంట్రాక్టులు గౌరవించబడాలి మార్పిడికి ఒక సబబైన ప్రమాణాన్ని నెలకొల్పాలి

కిందటి నెలలో జరిగిన చైనా-సోవియట్ మైత్రీ ఒడంబడిక వల్ల రష్యా చైనాలో ఏమిచేయ తలపెట్టిందో స్పష్టమవుతున్నది ఒడంబడికలో చేయబడ్డ వాగ్దానాల కైనీయులకు సమ్మతంగానే ఉండవచ్చును కాని అది తమ అవసరాలకు ఎంతమాత్రమూ చాలదని వారు త్వరలోనే గుర్తిదలగలరు.

చైనాలోని 50 కోట్ల ప్రజలు క్రొత్త పంటలు వచ్చేవరకూ తీవ్ర క్షామపరిస్థితులను ఎదుర్కోవలసి ఉన్నది లక్షలకొలది ప్రజలు ఆకలితో చనిపోవచ్చును అయినప్పటికీ చైనా నుంచి రష్యాకు ఆహార పదార్థాలు రవాణా అవుతూనే ఉంటవి

ప్రపంచ ప్రజలందరితో కాటుగా ఆసియా ప్రజలు కూడా తమకు తోచిన పద్ధతిలో ఉత్తమ జీవితాన్ని పొందించటానికి ఆటంకాలు లేకుండా చేయుట మే అమెరికా విదేశాంగ విధానానికి మూల సూత్రం. కమ్యూనిజం నిజమైన ప్రజాస్వామ్య విప్లవాన్ని పెడదోవ పట్టిస్తుంది కనుకనే అమెరికా దానిని ప్రతిఘటిస్తున్నది"

"తమ డాలర్ బంగారు నిల్వలు తగ్గకుండా అమెరికాహామీఇవ్వాలి"

యూరపుతో వ్యాపారం: బ్రిటిషు ప్రభుత్వ కోరిక

వాషింగ్టన్, మార్చి 15 మార్షల్ సహాయ పథకంక్రింద అమెరికా ప్రతిపాదించిన యూరోపియన్ వ్యాపార సమాఖ్యలో తాను పాల్గొనటంవల్ల తన డాలర్, బంగారు నిలవలు తరిగిపోకుండా అమెరికా హామీ ఇవ్వాలని బ్రిటన్ కోరినదని నేడు అధికారికంగా తెలియవచ్చినది ఈ కోరికను బ్రిటిష్ ప్రభుత్వం అమెరికన్ అధికారులకు ఇటీవల అందజేసిన ఒక నివేదికలో వెల్లడించినదని తెలుస్తున్నది.

యూరపు దేశాలమధ్య వ్యాపారాలు జరిపేటప్పుడు డాలర్ల తేడాలను చెల్లించే సమస్యను సులభతరం చేయటంకోసం అమెరికా ఈ సమాఖ్యను ప్రతిపాదించింది

బ్రిటన్ కొన్నికొన్ని దేశాలతో పరస్పర వ్యాపారాన్ని మాత్రం కోరుకుంటూ చేసుకున్న ద్విముఖ వ్యాపార ఒప్పందాలు, బ్రిటన్ ఈ సమాఖ్యలో చేరటానికి ఇష్టపడలేదని సూచిస్తున్నవని కొందరు అమెరికన్ అధికారులు విమర్శిస్తున్నారు అయితే ఈ సమాఖ్యవల్ల డాలర్ మారకం సమస్య పరిష్కారమయేందుకు అవకాశం కలుగకుండా లేక ప్రతిబంధక ఎక్కువవుతుందా చూడాలి అని మరికొందరు సందేహిస్తున్నారు.

యూరప్ రాజ్యాలన్నీ మొత్తంమీద డాలర్ ఖర్చులను తగ్గించుకోవాలని ప్రయత్నిస్తున్నవి కనుక ఈ సమాఖ్య విషయమై అమెరికన్ వ్యాపారాన్నే ఏకంగా నిలిచి ప్రతిఘటించే అవకాశంకూడా ఉన్నట్లు భావించబడుతున్నది.

కాశ్మీర్ సమస్యపై ఏకవ్యక్తి మధ్యవర్తిత్వం

ప్రధానితో చర్చకు అబ్దుల్లా ఢిల్లీ ప్రయాణం

జమ్మూ, మార్చి 15 కాశ్మీరు తగాదా పరిష్కారమునకు మధ్యవర్తిని నియమించుటవల్ల యేర్పడిన పరిస్థితిని గూర్చి భారత ప్రధాని పండిత నెహ్రూగారితో సంప్రదించుటకుగాను కాశ్మీరు ప్రధాన మంత్రి షేక్ మహమ్మద్ అబ్దుల్లాగారు ఈ వారము ఢిల్లీకి వెళ్లుచున్నారు. ఇది యిట్టుండ షేక్ అబ్దుల్లాగారు తన మంత్రులతోను, కాశ్మీరు జాతీయ సభ కార్యవర్గంతోను నిరంతరముగా సంభాషణలు జరుపుచున్నారు

జమ్మూ జాతీయసభ కార్యదర్శి మౌలానా మహమ్మద్ సయ్యిద్ మసూదీగారు మధ్యవర్తి నియామకము విషయమై వ్యాఖ్యానించుచు మధ్యవర్తి భారతదేశ సైనికుల ఆధారభూతములను సిద్ధాంతములను అంగీకరించవలెనని,

కాశ్మీరు, జమ్మూ జాతీయమహాసభ ఏప్రిల్ రెండవ వారమలో సమావేశమగునని తెలియుచున్నది.

భిన్నమైన సూచనలు గావించుచేమో సూచనలనియున్నదనిరి. ఈ ప్రధాన సిద్ధాంతములను మధ్యవర్తి నిర్లక్ష్యము చేసేయెడల ఆతని కృషి విజయవంతమగు అవకాశములు లేవనిరి. కాశ్మీరు సమస్య శాంతియుతముగా పరిష్కారము కావలెనని తాము శాంతిని కోరుచుండిరని ఆయన చెప్పుచు మధ్యవర్తి కృషి విజయవంతమగుగాక యని ఆశించిరి. కాశ్మీరులో జనవాక్యము గైకొనుటకు అనుకూల పరిస్థితులకు కల్పించుటయే భద్రతాసంఘ ఉద్దేశ్యమైన యెడల భారతదేశ సైనికి ఆధారభూతములను సిద్ధాంతములను అంగీకరించవలసినదనిరి.

కాశ్మీరు, జమ్మూ జాతీయమహాసభ ఏప్రిల్ రెండవ వారమలో సమావేశమగునని తెలియుచున్నది.

బ్రహ్మాండమైన అణు విభంజన యంత్రము

లండను, మార్చి 15 పరమాణువును కూడా భేదించెడి ఒక బ్రహ్మాండమైన యంత్రము ఇంగ్లాండులో విశేషాలుపద్ధ ప్రతిష్ఠించుచున్నారు. ప్రపంచంలోని పరమాణు, పృథక్కరణ యంత్రములలోకెల్ల ఇది పెద్దది. దీని బలయవ్యాసము 158 అంగుళములు. ఈ యంత్ర ప్రతిష్ఠాపన నిర్మాణము 1953 సంవత్సరములో పూర్తి యగును, ఈ అణుశక్తి నిర్మాణయంత్రం మారణాస్త్ర నిర్మాణములకొరకు గాక లోకోపకారకమైన వస్తుసామగ్రి మలను తయారుచేయుటకు వినియోగింపబడును



కూపర్
క్రూడ్ ఆయిల్
యింజనులు
ఇండియాలోతయారైనవి

హారిజాంటల్ కోల్డు స్టార్టింగ్
8 బి. హెచ్. పి. నుండి 64 బి. హెచ్. పి. వరకు అన్నిసైజులు:
వెంటనే డెలివరీకి దొరకును
మార్షల్, సన్సు అండ్ కంపెనీ, (ఇండియా) లిమిటెడ్,
మెకానికల్ యింజనీర్లు,
మార్షల్సు బిల్డింగ్, 9, సెకండ్ లైన్ బీచి, మదరాసు

గంటల పంచాంగం

విరోధి సం॥ ఫాల్గుణ బ॥ చతుర్దశి 1950 సం॥ మార్చి 17 శుక్రవారం
శు॥దశర్దా॥ సా॥7-16 తి॥ సా॥ 4-50 వర్జ్యం రా॥ 11-47 ల 1-31 కు.
బ॥ అమా॥ మార్చి 18 శనివారం
శ॥ అమా॥ రా॥ 8-49పూ॥ సా॥ 6-58వర్జ్యం తె॥ 5-35 ల.

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ ఫాల్గుణ బ॥ చతుర్దశి
శుక్రవారం

అమెరికా విధానం

"సోవియట్ రష్యా యుద్ధమును ప్రారంభించుటకు తగిన సమయముకొరకు ఎదురు చూచుచున్నది కనుక మనము అయుద్ధముకొరకు సన్నద్ధులమై యుండవలెను" అని అమెరికా నౌకాశాఖా కార్యదర్శి ఫ్రాన్సిస్ మాధ్యూస్ అమెరికను ప్రజలకు చేసిన హెచ్చరికలో గ్రాత్తదనము ఏమియు లేక పోయినను శాంతి సమస్యలను చర్చించుటకు అటు అమెరికా అధ్యక్షుడు ట్రూమన్, ఇటు సోవియట్ ప్రధాన మంత్రి స్టాలిన్ సమముఖముగ నున్న తరువాత అధికారస్థానము లందున్న వారు ఇట్టి ప్రకటనలు చేయుట విపరీతముగ నున్నది.

రష్యా అమెరికాపై దండయాత్ర జరుపుటకు సిద్ధమగుచున్నట్లు వాషింగ్టన్ అధికారులు, అమెరికా తమపై యుద్ధమునకు సిద్ధమగుచున్నదని సోవియట్ అధికారులు ప్రకటించుట పరిపాటియైనది. ఇట్టి ప్రకటనలు వాటి కవి అంత ప్రమాదకరము కాకపోయినప్పటికిని శాంతిస్థాపనకు అగ్రనాయకులు ఇదే మనస్తత్వముతో సమావేశమగుట సంభవించిన, అట్టి సమావేశములు నిష్ప్రయోజనమగును. యథార్థముగనుకు ఇట్టి ప్రకటనలు శాంతి సమావేశముల వైఫల్యమునకే ఎక్కువగ తోడ్పడును. బ్రిటన్, అమెరికా, రష్యాలు మనస్సా ప్రపంచశాంతిని ఆకాంక్షించుచుండిన ఇట్టి ప్రకటనలకు గాని, భయమునకుగాని అవకాశమే లేదు.

కాని ప్రజాస్వామ్యమునకును, కమ్యూనిజమునకును సంఘర్షణ అనివార్యమని ఇరువర్గములవారు విశ్వసించుచుండిరి. అట్టి సంఘర్షణకే వారు తయారగుచుండిరి. కనుకనే స్టాలిన్-ట్రూమన్ సమావేశము అసాధ్యమగుచున్నది.

అమెరికా ప్రభుత్వ విదేశాంగ శాఖా కార్యదర్శి మొన్నటిదినము శాన్‌ఫ్రాన్సిస్కోలో ప్రకటించినట్లు "ప్రపంచ ప్రజలందరు తమ ఇష్టానుసారము అభివృద్ధికరమైన జీవితమును గడుపుకొనుటకు వనరు కల్పించుటే అమెరికా వైదేశిక విధాన లక్ష్యమైన" చైనాలో చాంగ్‌కైషేక్ ప్రభుత్వమును నిలబెట్టుటకు, కొరియా విభజనను స్థిరపరచుటకు కోట్లకొలది డాలరులను దుబారాచేయవలసిన అగత్యములేదు. యథార్థముగ ప్రజాస్వామ్యరక్షణకు కృషి చేయుచున్న ఆసియా దేశముల అవసరముల నుపేక్షించుట జరుగదు

అమెరికా ఆటు యూరపులో మార్షల్ పథకమును గాని, ఇటు ఆసియాలో చతుస్సూత్ర ప్రణాళికను గాని నిస్వార్థముగ అమలు జరుపుటలేదు. కమ్యూనిజవ్యాప్తి వలన ఎక్కువగ నష్టపడు దేశము అమెరికా. దాదాపు ఇతరప్రజాస్వామిక రాజ్యము లన్నింటియందు ప్రయివేటు పారిశ్రామికుల ప్రాధాన్యము తగ్గి కీలకపరిశ్రమ లన్నియు క్రమముగ ప్రభుత్వ పరమగుచున్నవి. దాదాపు ఈ దేశము లన్నింటియందు నేడు రష్యాలో అమలునందున్న "స్టేట్ కాపిటలిజమే" ఏర్పడుచున్నది. అమెరికా ఆ పరిణామమును ప్రతిఘటింప నిశ్చయించుకొన్నది కనుకనే భారత దేశమునకు, ఇంతవరకు అమెరికానుండి, ఆర్థిక, సాంకేతిక సహాయము లభింపకున్నది. అమెరికా విదేశాంగశాఖ అనుసరించుచున్న ఈ విధానము ప్రజాస్వామ్య రక్షణకుగాక, కమ్యూనిజం వ్యాప్తికే ఎక్కువగ తోడ్పడుచున్నది.

చైనాలో ఈ విధానము విఫలమైనదని, అమెరికా ప్రభుత్వ ధోరణికి గ్రహించి యుండవలసినది. ప్రయోజనకరమైన మరొక విధానమును అనుసరించుటకు ప్రయత్నింపవలసి యుండెను. అట్లుగాక పాత విధానమునకే అంటిపట్టుకు కూర్చొనుటవలన అగ్రనాయకత్రయ సమావేశములు సాధ్యముగాకపోవుట, అన్ని రాజ్యములు మరొకయుద్ధమునకు సన్నద్ధమగుట జరుగుచున్నది. ఇందుకు అమెరికా, రష్యాలు సమముగ బాధ్యత వహింపవలసి యుండును.

ఇండియా - పాకిస్థాన్ వాణిజ్య ప్రతిష్టంభన

పరిష్కారం ఇప్పట్లో దుస్తరమే

న్యూఢిల్లీ, మార్చి 15 పాకిస్థాన్ ఆర్థికమంత్రి గులాంమహమ్మద్ తమ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ ఇండియా నిమయమై విల్లడించిన వైఖరిపట్ల ఇక్కడ అధికారవర్గాల వ్యాఖ్యానమేమీ వెలువడలేదు కాని ఇక్కడి అభిజ్ఞవర్గాలను బట్టి ఉభయదేశాల మధ్యనూ ఏర్పడ్డ వాణిజ్యప్రతిష్టంభన ఇప్పట్లో పరిష్కారమయ్యేటట్లుకనిపించటంలేదని తెలుస్తున్నది

జనవహార పట్టా ఎగుమతిమీద పాకిస్థాన్ ఎక్కువ సుంకం విధించటంవల్ల ఇండియా కొనుగోళ్ళు తగ్గలేదని, జనపట్టా మొత్తం జనప ఎగుమతులలో మూడవవంతుకూడా లేదనీ ఢిల్లీ అభిజ్ఞవర్గాలు వాదిస్తున్నారు జనపట్టాధరలు చాలాఎక్కువ అయినందువల్ల పాకిస్థాన్ దగ్గర అమెరికా దానిని కొనటం తగ్గించుకుంటున్నట్లు తెలుస్తున్నది అంతేకాక జనపవస్తువుల తగినన్ని దొరకటంప్రారంభమయితే ప్రస్తుతం స్టర్లింగ్ ప్రాంతానికి ఇండియా మిల్లులుచేస్తున్న ధరలు చాలా ఎక్కువగా కనిపించగలవు అందువల్ల జనపవస్తువుల ధరలను తగ్గించటం ఉభయ దేశాలూ కావలసినదే

వాణిజ్య ప్రతిష్టంభన పరిష్కారం కావాలంటే పాకిస్థాన్ ప్రతిపాదించే రూపాయి మారకపురేటుకే కాక, జనమును నిర్ణయించే కనీసపు రేటుకుకూడా ఇండియా అంగీకరించాలన్న షరతువిధించబడ్డట్లు తెలుస్తున్నది పరిష్కారానికి ఇదే అటంకం కలిగిస్తున్నది.

వాషింగ్టన్, మార్చి 15 అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ బ్యాంకులసంస్థ పోలండ్ రాజధానా యిచ్చింది ఈ బ్యాంక్ 1945 లో యేర్పడినది, లగాయతు యిదే మొదటి రాజధానా

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తి

ఎవరిని నియమించాలనే విషయమై భద్రతా మండలి సభ్యుల ఆలోచన

న్యూయార్క్, మార్చి 15 "కాశ్మీర్ కొరకు పాకిస్థానికి మధ్యవర్తిగా ఎవరిని నియమించాలి అనే విషయమై భద్రతామండలిలో ప్రముఖ సభ్యులతో యిష్టాగోష్ఠి జరిపి తీరికలేకుండా అలోచిస్తున్నాడు" అని సమితి ప్రధానకార్యాలయ స్థానంలోఉన్న రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

మధ్యవర్తి నియామకానికి సంబంధించిన జాల్గురాజ్యాల సంయుక్త తీర్మానాన్ని నిన్న భద్రతామండలి ఆమోదించుట జరుగుతుగా, బ్రిటన్, అమెరికా, కార్యే, న్యూజిలాండ్ ప్రతినిధులు, సమావేశమై ముందు కర్తవ్యాన్ని గురించి ఆలోచించారు ఇండియా యీ తీర్మానాన్ని ఆమోదించేటప్పుడు, కాశ్మీర్ కొరకాలో మధ్యవర్తిగా నియమింపబడే వ్యక్తి తనకు అంగీకారయోగ్యంగా ఉండాలని స్పష్టం చేసింది

ఈ విషయ సమాలోచనలకు సంసిద్ధులుగ ఉండండని, ఇండియా ప్రతినిధియైన సర్ బి యన్ రావు జాల్గురాజ్యాల విలేఖరులకు భద్రతామండలి అధ్యక్షుడు అర్థించినట్లు తెలియవచ్చింది ఇంతవరకు మధ్యవర్తిగా వ్యవహరించేవారి పేర్లేమీ తమకు కూచింపబడలేదని, ఇండియన్ ప్రతినిధివర్గాల వారు అన్నారు

అడ్మిరల్ నిమిట్జ్ ని మధ్యవర్తిగా యెంచుకుంటే అమెరికా అనుకూలంగా ఉన్నదని, అయితే యీ విషయమై ఎలాంటి వత్తిడిచేయడంలేదని, న్యూయార్క్ టైమ్స్ యీ ఉదయం వ్రాసింది పాకిస్థాన్ కూడ అడ్మిరల్ నిమిట్జ్ వైపే మొగ్గు చూపుతున్నదట ఇందుకు కారణం, పైనిర్వాహక కార్యక్రమంలో, సైనిక విషయాలు తెలిసినవాడు అవసరమని, అదిగాక నిమిట్జ్ పేరు ప్రఖ్యాతిగల వ్యక్తి అని పాకిస్థాన్ తలంచుటే

కొత్త ప్లాను

అడ్మిరల్ నిమిట్జ్‌ని, కాల్ఫ్ బుచ్‌ని, కాశ్మీర్ సంపుటకు నిమిత్తం తీగాదా పరిష్కారానికరతకూ అధ్యక్షత్వం వహించేట్లు ఏవో కొన్ని ప్రత్యేక సమస్యలను కాల్ఫ్ బంచ్‌కి ఒప్పగింత పెట్టేటట్లు చేయుటకు ఒక ప్లాను తయారైనదని, యీ ప్లాను అమలుజేసే చాలామందికి సమ్మతంగా ఉన్నదని ఒక వార్త వెలువడింది ఈ వార్త చాలామందికి ఆశ్చర్యంగూడా కల్గించింది ఏమైనా భారతప్రభుత్వం మధ్యవర్తిగా ఎంచుకొనేవారిలో అగ్ర తాంబూలం కాల్ఫ్ బంచ్‌కే

నిమిట్జ్‌ని, బంచ్‌ని కాశ్మీర్ సంపడానికి యిలాంటిప్లాను నిజంగా తయారయ్యే వుంటే అందుకు ఇండియా ఒప్పుకోకపోదు

మండలి ఆమోదించిన తీర్మానంప్రకారం ఏదో ఒకవ్యక్తిమాత్రమే మధ్యవర్తిగా నియోగించవలసి ఉన్నది

తీగాదా మధ్యవర్తిగా ముందు అడ్మిరల్ నిమిట్జ్ వ్యవహరిస్తే, ఆ పిమ్మట జనవాక్య స్వీకరణాధికారిగా ఆయన పదవికి భంగంవాటిల్లుతుంది మధ్యవర్తినియామకం చూచిస్తూ, మండలిలో తీర్మానం ప్రతిపాదించిన జాల్గురాజ్యాలకు, ముగ్గురు ప్రతినిధులతో ఒక మధ్యవర్తి సంఘాన్ని నియమించాలని, యిందులో ఇండియా పాకిస్థాన్‌లు చెరియొక ప్రతినిధిని యెంచుకోగా మూడవవానిని అధ్యక్షుడుగా నుండ నియమించాలని ఇండియా తెలియజేసిందట ఈ సూచనకు జాల్గురాజ్యాలు ఒప్పుకోలేదట అలాంటప్పుడు మళ్లీ కొత్త మార్పుకు తలపెట్టడం సమంజసంగా ఉండదు అని యిక్కడ అంటున్నారు

నగరంలో పెద్ద అగ్ని ప్రమాదం

మదరాసు, మార్చి 15 ప్రాత చాకలిపేటలోని లాలగుంటమీదు నిన్న రాత్రి సుమారు 300 గుడిసెలు కాలిపోయినవి రాత్రి 2 గంటలవేళకు మంటలపక్కనే వైపు ఇంజనులకు కబురుచేయగా ఆ ప్రాంతాల నీటివసతి, దీపాలు అట్టేలేక పని ఆలస్యమైయిందట కాగా చుట్టుపట్ల గుడిసెలన్నీ కాలిపోయినవి ప్రాణహానిలేదు ఒక ముదుసలి గాయాలతో ఆస్పత్రియందు చేర్చబడెను ఆస్తినష్టం చాలకలిగెను ఇందులోనివారు దొరికిన సామానులు చేబూని పారిపోయిరి ఒక గంటకాలం 12 ఇంజనులు పనిచేయగ మంటలు చల్లారెను

శ్రీసత్రాల వెంకటరాంగారు

ఆంధ్రవాణిజ్య సంఘంతరపున ఎం ఎస్ ఎం రైల్వే సలహాసంఘం సభ్యులుగ శ్రీసత్రశాల వెంకటరాంగారు ఎన్నుకోబడిరి

ప్రకాశం వర్గానికి మరొకరు

మదరాసు, మార్చి 16: శ్రీమతి భూపతి రాజు బంగారయ్యయం యల్ ఎ గారి కోరిక మనుపరించి స్పీకరు ప్రకాశం వర్గ స్థానములలో ఆమెకు కూడ చేర్చిరి ఇవ్వాళ, ఆమె ప్రకాశం గారి గ్రూపులో కూర్చొనిరి

ఆంధ్ర రాష్ట్ర సమస్యకు స్వస్తి

(1 వ పేజీ తరువాయి)

చున్నారు

తుంగభద్ర ప్రాజక్టువకు యింకా రెండుకోట్ల ఋణం చేయాలి మొదటివత్సరాలలో యీ ప్రాజక్టుయొక్క రాబడి అప్పులు తీర్చుటకు సరిపోదు అందు చే నూతన రాష్ట్రం, విభజన ఫలితంగా కలిగే అనేక సమస్యలతోబాటు ప్రారంభదశలో యీ ఋణ భారమధిక మగును

హైకోర్టు ఆంధ్రప్రాంతంలో హైకోర్టుకి తగిన స్థలం భవనములు చేకూర్చుట కష్టంగా నున్నట్లుంది మదరాసులోని రెండోహైకోర్టు స్థాపించి వెలుపల జరిగిన కేసులను గూర్చి విచారించుటకు న్యాయశాస్త్రజ్ఞులకు ఆటేవణలుండ వచ్చును మదరాసు హైకోర్టువకు, నగరంలో నిర్మింపదలచిన ఆంధ్రహైకోర్టు స్థలంపై గూడ అధికారం ఉండకతప్పదు ఆంధ్ర హైకోర్టు మదరాసు నగరంలోనున్నా, కేరేరోట ఉన్నా ఆప్రాంతంపై దానికి అధికారం ఉండుట అవసరం. లేకుంటే హైకోర్టు ఉత్తరువులు అమలు జరుపుటకు కోర్టు ధిక్కార నేరంచేసిన వారికి శిక్షించుటకు కష్టమగును

తుంగభద్రప్రాజక్టు

ఈ ప్రాజక్టు నిర్మాణ కేంద్రము ఆంధ్రరాష్ట్ర పరిహద్దులలో లేకున్నా, యీకుంటరు జరిగేపని అంతకూ ఆంధ్రరాష్ట్రమేభాగ్యత వహించవలెనని యు, యీ కుంటరు ముఖ్యు, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం మదరాసు ప్రభుత్వం కూడ అంగీకరించినప్పుడనే, ఉభయులు భరించి ప్రాజక్టు పూర్తిఅయినాక, ఏ ప్రాంతాలు లాభం పొందుతా ఆప్రాంతాల దామాషాను ఏంచుకోవాలని విభజన సంఘంవారు సూచిస్తే ప్రకాశంగారు యిందుకంగీకరించకపోయినట్లుపన్యసించిరి

"తుంగభద్ర రిజర్వాయరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజక్టు యీ రెండు స్కీములకు రాష్ట్రవిభజన జరుగకున్నచో రిజర్వు నిధినుండి ఖర్చు చేయవలసినదే అది పూర్తిఅయితేగాని వాటిపై యింతవరకు చేసిన ఖర్చుపై రాబడిరాదు. కనుక ఇంతవరకు దాని క్రింద పెట్టినఖర్చు ఆస్థిగాలెక్కచూడరాదు. విభజనకు పూర్వమున్న మజర్యునిధి నుండి ప్రాజక్టుకయిన ఖర్చు మినహాయించి మిగిలినది జనసంఖ్యనుబట్టి పంచకలెను. ఈ మిగతా పూర్తిచేయుటకు కేంద్రప్రభుత్వం వద్ద గ్రాంటులాశించాలనుని యిపుడు చెయగ చెప్పనక్కర్లేదు కనుక ఆంధ్రరాష్ట్రం స్వంతరాబడిపైనే ఆధారపడియుండును అవసరమగు ధనమయితేనే తప్ప, యిటువంటి పెద్దపనుల నిర్వహణ చెయుకపడదును. చిరకటు విడిచిపెట్టవలసి వచ్చును అట్లయినచో ఆంధ్ర రాష్ట్రమునకు చెడ్డపేరు వచ్చును ప్రజలను అసంతృప్తి చెందుదురు"

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం ప్రకాశంగారి అభిప్రాయంతో ఏకీభవించుచున్నది

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం తన పరిహద్దులలోనే ప్రాజక్టు నిర్వహించే బాధ్యత వహించరాదని కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు సంఘం విన్నవించెను ఆంధ్ర కర్నాట రాష్ట్రముల రెండిటి ఆర్థికస్థితి యింత ముఖ్యమయిన విషయంలో యింతవైరుధ్యం ఉండుట నూతనరాష్ట్ర నిర్మాణమునకు ముఖ్య ప్రతిబంధకం కాగలదు

ఉద్యోగాల పంపిణీ

ఆంధ్రరాష్ట్రంలో శాంతిధ్వజతలు కాపాడుటకు గూర్చి ముఖ్యంగా గమనించాలని యీ ప్రభుత్వం 28-11-49 తేలీఖలో సూచించి యుండెను తరువాత తెలంగాణా ఆంధ్ర పరిహద్దులలో జరిగిన చర్యలు యీ విషయ ప్రాముఖ్యతను ఉద్గడించుచున్నవి శాంతి ధ్వజతల కాపాడుటకు ఉద్యోగాల పంపిణీ చాలముఖ్యమయినది ఆంధ్రరాష్ట్రములో ఉన్నత శ్రేణిలో ఉద్యోగులు ఎక్కువమంది ఆంధ్రేతరు లుండకతప్పదు ఉద్యోగాల పంపిణీ గూర్చి నియమించిన ఉపసంఘంవారు, ఉద్యోగ శ్రేణిని స్థిరంగా విభజించి నూతన రాష్ట్రానికి బచ్చికంగా వచ్చేవారు చాలనికాడికి, నిర్బంధంగా తీసుకపోవాలనిరి ఈ సూచనలు వేపబుగా లేవు కాని ఆంధ్రరాష్ట్రానికి నిర్బంధంగా పోయే ఆంధ్రేతరోద్యోగులు సంతృప్తి చెందవలెనా లేకుంటే పరిపాలన సమస్యతతో జరుగడు దురదృష్ట వశాత్తు, కొందరాంధ్రజాయకులు తెలిసిన అభిప్రాయాలు ఆంధ్రేతరోద్యోగులకు చాల అసహనాలు కలిగించినవి

పరిహద్దు బు

నూతన రాష్ట్ర పరిహద్దులు నిర్ణయించుటకు ఒక సంఘాన్ని నియమించమని కేంద్రప్రభుత్వంవారు సూచించిరి ఇప్పటవరకు లేదని, నూతన రాష్ట్రాల ప్రభుత్వాలు విభజన జరిగిన తరువాత పాలిలో వారు పరిష్కరించుకోగలరు. కాని, కొద్దివాటి పరిహద్దు విభేదాలకు వివారణ సంఘం నియమించవలసి వచ్చిన కేంద్ర ప్రభుత్వంవారు విచారణ సంఘంవారు కూడ బదులుచెప్పిరి పరిహద్దుల విషయంలో ఆంధ్ర కర్నాటరాష్ట్ర కాంగ్రెసు సంఘములు వివాదపడుచున్నట్లు కేంద్ర ప్రభుత్వంవారు గమనించిరి బల్లారిజిల్లా గూర్చి ఎక్కువ ఘర్షణ జరుగుచున్నది. ఈ జిల్లాలోనే దురదృష్టవశాత్తు తుంగభద్రప్రాజక్టు గలదు.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలో యీకర విషయాలనుగూర్చి యిపుడు చెప్పుట అవసరము ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అవసరమగు పరిస్థితులు లేవని పైన తెలిపిన విషయాలబట్టి స్పష్టమగుచున్నది ఆకారణం చేత, ఇండియా ప్రభుత్వంవారు 1950 జనవరి 26 లోగా ఆంధ్రరాష్ట్రం నిర్మించమని గవర్నరు జనరలుకి శిఫారసుచేయలేకున్నారు ఈ విభేదాలు పర్దుకొని, సమస్యలు పరిష్కారమయ్యేవరకు రాష్ట్ర నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంవారు అగీకరించజాలరు

ఈ విషయం తిరిగి విచారించుటలోపున, యీ విభేదాలు సమసిపోయి, సమస్యలు ముందుగా పరిష్కారమగుట చాల అవసరమని వారు దలంచుచున్నారు అంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఒక్క రాష్ట్రంగానే అగుగవలెను పరిపాలనసవరత తగ్గకుండుటకు తగిన శ్రద్ధ వహించవలెను

(సం) ఎస్ వెంకట్రామను,
(ప్రభుత్వ కార్యదర్శి)

ఆంధ్ర కాంగ్రెస్ సంఘాల ఎన్నికలపై అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్వర్యం?

కార్యదర్శి కళావెంకట్రావుగారి ప్రకటన

విజయవాడ, మార్చి 15. ఆంధ్రలోని కాంగ్రెసు సంఘాల ఎన్నికలు అఖిలభారత కాంగ్రెసు అధ్వర్యక్రింద జరుగవలెనా, అనేవిషయమును నిర్ణయించుటకై మార్చి 18 వ తేదీన అఖిలభారత కాంగ్రెసు కమిటీవారు కాందరు ఆంధ్రకాంగ్రెసు వారుల ప్రతినిధి వర్గమును ఢిల్లీలో కలుసుకొని ముచ్చటిస్తారని ప్రధాన కార్యదర్శి కళావెంకట్రావుగారు నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ పాత్రికి బుద్ధితో వ్యవహరిస్తున్నందున అది ఎన్నికలు జరపటానికి వీలులేదని కాందరు భీష్మాలు చేశారని ఆయన చెప్పారు

"ఆంధ్రలో కాంగ్రెసు సంఘాలకు త్వరలోనే ఎన్నికలు జరగవలసి ఉన్నవి ఆంధ్రకాంగ్రెసు వారులలో అభిప్రాయ భేదాలు ప్రబలినందున ఆచరణయోగ్యమైన కార్యక్రమాన్ని నొకదానిని నిర్ణయించవలసి కూడా ఉన్నది," అని వెంకట్రావుగారన్నారు ఆయన గతరాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

మలయాకు ఆస్ట్రేలియా సేనలు పంపబడవు

కాన్బెరా, మార్చి 15 మలయాలోని కమ్యూనిస్టులతో పోరాడుటకై ఆస్ట్రేలియానుండి సేనలు మలయాకు పంపబడవు అని నేడు ఆస్ట్రేలియా సైనికశాఖామంత్రి జోసఫ్ స్ఫ్రాన్సిసు చెప్పెను

మలయాలో కమ్యూనిస్టులను అణచివేయుటకై ప్రయత్నము సాగింపబడిన నాటినుండియు ఇంతవరకు 1,115 మంది దుండగులు చంపబడిరనియు 858 మంది గాయపడిరనియు 644 మంది పట్టుకోబడిరనియు 850 మంది లొంగిపోయిరనియు బ్రిటిషు కాలనీల మంత్రి యగు జాన్‌దగ్ లేంగారు నేడు బ్రిటిషు పార్లమెంటులో చెప్పిరి

ఫిబ్రవరి 23 తేదీ నుండియు ఈ దుండగుల వలనచేయబడుట కొరకు ఉద్యమము ప్రారంభింపబడెను 5 లక్షలమంది వాలంటీర్లు సమకూర్చబడిరి

"శాంతి ప్రయత్నాలలో రష్యా సహకరించాలి"

వివిధ వివాదాంశాలను వివరిస్తూ విదేశాంగమంత్రి ఎచిసన్ ప్రకటన

బెర్కిలీ (కాలిఫోర్నియా), మార్చి 16 ప్రపంచ సమస్యలను పరిష్కరించుటలో అమెరికాలో వ్యాదరపూర్వకంగా సహకరించి శాంతిధ్వజతలను కాపాడమని అమెరికా విదేశాంగమంత్రి ఎచిసన్ నేడు సోవియట్ నాయకులకు ఒక హెచ్చరిక చేశాడు ప్రపంచ ఆర్థికాభివృద్ధినిమిత్తం అంతర్జాతీయ సహకారాన్ని గురించి ఇక్కడ సహకేళమైన సభలో ఉపన్యసిస్తూ ఎచిసన్ ఈ హెచ్చరికను చేశాడు ప్రస్తుతం ఉభయవర్గాలకూ విరోధాస్పదంగా ఉన్న 7 అంశాలను ఎచిసన్ వివరిస్తూ రష్యా సహకరిస్తే వాటిపై పరిష్కారం కుదురుతుందని అన్నాడు

"సోవియట్ యూనియన్‌తో సంప్రదింపులు జరపటానికి అమెరికా సిద్ధంగా ఉన్నది కాని అడియాసలను మాత్రం కలిగించదలచుకోలేదు" అని ఎచిసన్ అన్నాడు.

ఉభయ దేశాలమధ్యనూ ఉన్న వివాదాంశాలను అరడీ కిందివిధంగా పేర్కొన్నాడు.

(1) కిందటి యుద్ధంలో ఓడిపోయిన దేశాలతో చేసుకోవలసిన శాంతి ఒడంబడికలపై సమాధానం కుదరకపోవటం, పెహరాన్ చర్చల్లో చెప్పినట్లుగా రష్యా ఈ విషయమై నడవాలి

(2) సోవియట్ నాయకులు తూర్పు యూరప్ దేశాలనుంచి తమ సైనిక, పోలీసు బలాలను ఉపసంహరించుకుని, అక్కడ ప్రజాస్వామ్య వికుద్ధ ప్రభుత్వాలను బలపరచకుండా ఊరుకోవాలి

(3) సమితి కార్యక్రమాలకు ఆటంకం కలిగించకుండా, తోడ్పడుతూ ఉండాలి

(4) అణువస్త్రాల కంట్రోలుకూ, మిగిలిన ఆయుధాలను పరిమిత పరచటానికి, రష్యా అమెరికాతో సహకరించి ఒక సమాధానానికి రావాలి

(5) అంతర్జాతీయ కమ్యూనిస్టు వ్యాప్తికి రష్యా ప్రస్తుతం చేస్తున్న పనులన్నిటినీ మానుకోవాలి

(6) వివిధదేశాల అధికార ప్రతినిధులకు అంతర్జాతీయ రీతిమానుపట్టి, గౌరవం జరిగేట్లు సోవియట్ నాయకులు శ్రద్ధ తీసుకోవాలి

(7) కాన్యా ప్రపంచాన్నిగురించి ముఖ్యముగా అమెరికానుగురించి తమ ప్రజలకు అపోహ కలిగించే పనిని రష్యా మానుకోవాలి

ఈ పైఅంశాలలో రష్యాసహకారంఅవసరమని చెపుతూ "అయితే ప్రపంచంలోని స్వతంత్రదేశాల అభివృద్ధిని చూసిమీదట కాని సోవియట్ నాయకులు తమ వైఖరిని మార్చుకోవలసి వచ్చునేమో" అని ఎచిసన్ అన్నాడు.

రష్యాలో ఎన్నికలు

మాస్కో, మార్చి 15 ఆదివారంనాడు రష్యా అంతటా సుప్రీం సోవియట్‌కై జరిగిన ఎన్నికలలో 11 కోట్లపైగా ప్రజలు— అంటే వోటర్లలో 100 కి 99 96 మంది—పాల్గొన్నారని నేడుప్రకటించబడ్డది వీరు సుప్రీం సోవియట్‌కై 1302 మంది అభ్యర్థులను ఎన్నుకున్నారు. స్టాలిన్, మాలటోవ్, మాలెంకావ్ మొదలైనవారంతా ఎన్నిక అయినారు

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్‌దా ఎన్నికలమీద వ్రాస్తూ ఏ దేశంలోనూ ఏ ప్రభుత్వమూ ఈవిధంగా ప్రజల ఏకగ్రీవ విశ్వాసాన్ని పొందలేదని వర్ణించింది

బికనీర్ గ్రామంపై పాకిస్థాన్ దాడి

ఫిబ్రవరి 4-వ తేదీ సంఘటన వివరణ

న్యూఢిల్లీ, మార్చి 16 ఫిబ్రవరి 4 వ తేదీన బికనీర్‌లోని భోలఖార్ గ్రామంపై పాకిస్తానీయులు జరిపిన దాడిగురించి ఈ వేళ పార్లమెంటులో పశ్నలు ప్రశ్నోపరంపర సంధించారు

రాజ్ బహదూర్‌గారి ప్రశ్నకు సమాధానంగా డాక్టర్ బి వి కేస్కార్ ఈ విధంగా చెప్పారు —

ఫిబ్రవరి 4 వ తేదీన 50 మంది పాకిస్తానీ దుండగీళ్లు మిలిటరీ తుపాకులతోనూ, షాట్ గన్లతోను భోలఖార్ గ్రామంమీదికివచ్చి దాడి చేశారు భారతీయ మిలిటరీ గస్తీదళం దుండగులను ఎదుర్కొని కాల్పులు జరపగా, దుండగులలో ఒకడు తక్షణమే మరణించాడు ఇంకో ఇద్దరు తీవ్రంగా గాయాలు తగిలి దరిమిలాను కొంతసేపటికి చనిపోయినారు తక్కినవారు తప్పించుకొని పారిపోయినారు

8 ఒంటెలు, కొంత దబ్బు, కొన్ని నగలు దుండగులు ఎత్తుకొనిపోయినట్లు తెలుస్తున్నది గాయపడి పట్టుబడ్డవారిలో మహమ్మద్ కాశీర్ అనేవాడు, చనిపోవటానికిముందు తన సహచరుల ఊళ్లు పేళ్లు మొదలైన వివరాలు తెలుపుతూ వాఙ్మూలం ఇచ్చాడు"

"అజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్ని గుర్తించము"

గోపాలస్వామి అయ్యంగారి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15 "యుద్ధవిరమణపు ఒడంబడికలో అజాద్ కాశ్మీర్ ప్రభుత్వం కూడా ఉన్నదా? లేక పోతే మన పైన్యాలు అక్కడికి నడిపించి మన బెటాలియనుకు విడిపించ కూడదు?" అని ఈ వేళ పార్లమెంటులో మహావీర్ త్యాగి అడిగారు

గోపాలస్వామి అయ్యంగారు దీనికి సమాధానంగా పశ్నల నన్నింటిలో భారత ప్రభుత్వస్థితిలో అసలు అజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి గుర్తింపు లేదు అని చెప్పారు.

మద్రాసులో సంస్థకు గోధుమ పిండి దిగుమతికి లైసెన్సు

న్యూఢిల్లీ, మార్చి 16, ఈ వేళ వాణిజ్య మంత్రి పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానము చెబుతూ, మద్రాసులో ఒక వాణిజ్యసంస్థకు ఆస్ట్రేలియానుంచి 8 లక్షల 750 టన్నుల గోధుమపిండి దిగుమతికై లైసెన్సు ఇవ్వబడినదనీ, దీని విషయమై తాము విచారణ జరిపించ దలచుకున్నామనీ చెప్పారు

పండిత నెహ్రూ ఢిల్లీ ప్రయాణం

కలకత్తా, మార్చి 16 భారతప్రధాని పండిత నెహ్రూ నేటి మధ్యాహ్నం 2-55 లకు ఢిల్లీకి ప్రత్యేక విమానంలో బయలుదేరారు

సిక్కిం సంస్థానంతో భారతప్రభుత్వ ఒప్పందం

వారాంతానికి ముసాయిదా తయారు

న్యూఢిల్లీ, మార్చి 14 భారత ప్రభుత్వానికి సిక్కిం సంస్థాన ప్రతినిధులూ జరుగుతున్న చర్చలు సమస్తం కావచ్చినవనీ, ఈ వారాంతంలోగా నూతన ఒడంబడిక ముసాయిదా తయారు అవుతుందనీ తెలుస్తున్నది సిక్కిం భారతదేశంలోని ఇతర సంస్థానాలతోటి పాటిదే అయినా, సైద్ధాంతికంగా టిబెట్టు ఆనుకొని వుండటంచేత దానికి ప్రత్యేకహోదా ఇవ్వబడింది బ్రిటిషువారు సిక్కిం "ప్రొటెక్టరేట్" చేసి దానితో ప్రత్యేక ఒడంబడిక గ్రహించుకున్నారు. 1947 ఆగస్టులో యధాతథపు ఒడంబడిక జరిగింది ఈ యధాతథపు ఒడంబడికస్థానే ఇప్పుడే కొత్త ఒడంబడిక తయారు చేయబడుతున్నది సిక్కిం ఇతర సంస్థానాల మాదిరిగానే భారత రాష్ట్రంలో చేర్చాలని పండితనెహ్రూ సారథ్యంలోని కాంగ్రెసు ప్రతినిధులు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

రేడియో ప్రోగ్రాములు

మార్చి 18 శనివారం

మద్రాసు (ఎ)

ఉ॥ 7-30 అర్ మహాలక్ష్మి పాట 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 ఉదయ సంగీతం (రి) 9-30 (బి) వరకు మ॥ 1-0 (బి) వరకు 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 హిందీలో వార్తలు 4-0 పిల్లల కార్యక్రమం ఆంగ్లమున 4 30 పాశ్చాత్య సంగీతం (రి) సా॥ 5-30 లలితా బాయ్ శ్యామన్న వీణ 6-0 ఆంగ మున వార్తలు 6-20 రత్నమ్మా కృష్ణమూర్తి, పాట 7-0 కె ఎస్. మణి వెంకటప్ప వీణ 7-30 గీత మంజరి (రి) 7-45 ఎస్ వి పార్థసారథి పాట 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 ఆంగ్లమున ప్రసంగం 9-30 (బి) వరకు 10-0 పాశ్చాత్య సంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వార్తలు 7-15 చెంబై వైద్యనాథ భాగవతార్ (రి) 7-45 (ఎ) వరకు 8-30 బాలానందం నిర్వహణ న్యాయపతి కామేశ్వరి మ 1 మహిళామండలి స్త్రీత్వము యాజ్ఞవల్క్యనిదృష్టిలో ప్రసంగం వి బాలాజీ. ఆరోగ్యసూత్రాలు, జ॥ బు, డాక్టరు ప్రసంగం 1-30 (ఎ) వరకు 1-50 తెలుగున వార్తలు 4 (ఎ) వరకు సా 5-30 (ఎ) వరకు 6-20 సాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం మున ప్రాచీన కళాసంపద భరతుని నాట్యశాస్త్రము ప్రసంగం ఎస్. తాండవకృష్ణ 7 తెలుగున వార్తలు 7-15 విజ్ఞాన పురోగతి, దూరశ్రవణము, టెలివిజన్ ప్రసంగం. వి వెంకట రమణ రావు 7-45 (ఎ) వరకు 9-30 రాధ జయలక్ష్మి. (రి) 9-45 ఘంటసాల వెంకటేశ్వరరావు ఎ ఐ ఆర్ ఆర్కెస్ట్రా సహా 10 శాస్త్రీయ సంగీతం (రి)

విజయవాడ

ఉ. 7-0 తెలుగున వార్తలు 7-15 తురయూర్ ఎం రాజగోపాలశర్మ (రి) 7-30 ఎం రామలింగశాస్త్రి 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 శ్రోతలుకోరిన పాటలు (రి) 8-30 పాత్రాయని వారాయణమూర్తి వీణ మ 1 తారాపథం (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 4-0 బొమ్మరిల్లు లీలామందరి జాబిత (3 వ భాగం) రచన చింతాదీక్షితులు సా 5-30 ఎం రామలింగశాస్త్రి 6-0 ఆంగ్లమున వార్తలు 6 20 గీతమంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగున వార్తలు 7-30 ఉదయకళలో 63 7-45 మద్రాసు వరకు 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 మద్రాస్ వరకు 9-30 గానసుధ (రి) 9-45 మద్రాసు వరకు.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 16

బంగారం - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎడ్వర్డు బొమ్మ సేల్బుటాప్పుతోసహా రు 76-2-0 పెట్లా బంగారు తులం 117-2-0 నూపబంగారు 116-4-0 పీమవెండి తులం 100 కి (రొడి) 186-0-0 వెండి తులం 1-8 1-14-6

పేరుపెట్టగ: (551 కా 1-8 ఎస్ కోస్టాగిడ్డంగులు) మెక్కీన్ (సేల్బుటాప్పుతో సహా) ఔరు రు 175-0-0

తేరుపెట్టగనూలు ఎస్పు పెల్లర్ (ఏకరేట) లిలో 8% యఫ్ యఫ్ ఎ రూ 370, 371

మార్చి రు 275-0-0 లు (బామినల్)

పెంగాయనూలు (37 కాన్లు గిలా డబ్బా) ఒకటికొచ్చిన క్వింటాల్. రు 37-8-9 38-8-9

అముదం

కాండి 500 పౌండులకలకి రు 8 5-0-0

వంచదార

"రామలింగాలా" (2 అందరు) 91-11-0

,, 91-6-9

"భక్కియా" (2 అందరు) 92-11-9

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 15

మార్చి 31 70/31 70 మే 32 22/32 23 జూలై 32 28/32 23 అక్టోబర్ 30.24/30 25 డిసెంబరు 30 06/30 06 మార్చి 30 08/ మే 29 99/30 00 జూలై 29 45/29 45.

కిడ్నింగ్ బోజరు 32 70

మే (గరిష్ఠధర) (కనిష్ఠధర)

మేనెలవాయిదా ధరలు

శుక్రి	ప్రారంభం కాల	32 17
	నిన్న	32 20
	నిన్న	32 22
,,	ముగింపు చివర	32 14

"చిచ్చుల పిడుగు"పై నిషేధం రద్దు

మదరాసు ప్రభుత్వంవారు 1929 మే 7 వ, 10 వ తేదీ "కాంగ్రెసు" అను పేరా నగరంలో ప్రచురింపబడిన తెలుగు వారపత్రిక ప్రత్యేక సంచికలపై అప్పుడువిధించిన నిషేధాజ్ఞను తొలగించిరి "చిచ్చుల పిడుగు" అను ఒక నాటకం అందు ప్రచురింపబడినది ఇంకొకటి విప్లవసంచిక

వరంగల్ జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుని అరెస్టు

సోదరుడు కమ్యూనిస్టు అగుటచే అనుమానం

ఖమ్మంపెట్టు మార్చి 15 వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తీగల హనుమంతరావును పిండిప్రోలు పోలీసులు మహబూబాబాద్ తాలూకాకొప్పాంపల్లి వద్ద అరెస్టు చేశారు ఇతనిని అరెస్టు చెయ్యటానికి వారంటుగాని లిఖిత పూర్వకమైన ఉత్తరవులు గాని లేవట. కాంగ్రెస్ తన భవిష్యత్ కార్యక్రమం పై యీ మాసాంతానికి,నిర్ణయం చేస్తుందనీ, ప్రభుత్వంతో ఘర్షణకు దిగేటట్లుగా యీ నిర్ణయం ఉండగలదనీ నిశ్చయనీయంగా తెలుస్తున్నది

హనుమంతరావు సోదరుడు తీగల సత్యనారాయణ ప్రముఖ కమ్యూనిస్టు అనీ, అతడు ప్రస్తుతం అజ్ఞాత వాసంలో నున్నాడనీ, అందువల్ల హనుమంతరావును అరెస్టు చెయ్యటం జరిగిందనీ ప్రభుత్వ వర్గాలవల్ల తెలుస్తున్నది (స్వ వి)

రామాపురంలో 3గురు కమ్యూనిస్టులు హతం

గుంటూరు, మార్చి 15 గుంటూరుజిల్లా పరిహద్దు జానపదుని హైదరాబాదు సంస్థానంలోఉన్న రామాపురం గ్రామంలో కమ్యూనిస్టులనబడే ముగ్గురు వ్యక్తులు మదరాసు ప్రత్యేక పోలీసుదళంవారి పెదుర్కొని సంఘర్షించిన సందర్భములో కాల్చివంపివేయబడ్డారని ఇక్కడ కొక వార్త వచ్చింది

ఫిబ్రవరి 20 వ తేదీన రామాపురంపై దుండగులు దాడిచేసి ఒకపోలీసుదళపవర్ గురిని చంపినప్పటినుండీ పోలీసుదళములు అగ్రహారంకోసము వేటాడుతూనేఉన్నవి

గ్యాంతువారు రామాపురం పరిసరాల్లో ఉన్నారని పసికట్టి పోలీసులు దాడుకగా, పైన పేర్కొనబడిన సంఘర్షణ జరిగిందనీ, తుపాకీగుండ్ల కారయై ముగ్గురు నిద్రోహులు మరణించారనీ వార్త తెలుపుతున్నది

విడుదల

కృష్ణజిల్లావారయిన గుంటక సాంబయణరెడ్డి, చలమెహర్ల రఘు బాధం, కేసూరి వరశింహయ్యగార్లు కమ్యూనిస్టులు క్షమాపణ కోరినందున, నిర్బంధమునుండి విడుదలచేయబడిరి

కేసూరు సుబ్బరావుగారు (కడపజిల్లా) కమ్యూనిస్టు విడుదలచేయబడెను

శ్రీ రమణమహర్షి అస్వస్థత

మదరాసు, మార్చి 15 71 సంవత్సరముల వృద్ధుడు శ్రీ రమణమహర్షి శాంతి కాలమమండి అస్వస్థులు గా నున్నారు వారి ఎడమ చేతిమీద లేచినవ్రణము కాసాటికి పెద్దదగుచున్నది వారి సామాన్య శరీరారోగ్యముగూడ బాగాటికి హీనమగుచున్నదని విశ్వసనీయమైన వర్గములద్వారా తెలిసినది మహర్షికి ఆయుర్వేద చికిత్స గావించుచున్నారు

బొసొటో భవనం

మదరాసు, మార్చి 15 ప్రభుత్వ ప్రకటన యిట్టు గలదు

ఎక్సుప్రెసు న్యూసుపేపర్సు లిమిటెడు కంపెనీవారు 1947 లో, గ్రాత యంత్రాలు కెప్పించుకుంటున్నాము కనుక, అద్దెయిల్లు చాలదని తాము కొనుక్కున్న 177-179 మువుంటురోడు భవనం తమకు కావాలని, అందు అద్దెకున్న బొసొటో హోటలువారిని ఇండ్లద్దెచుట్టం ఉండబట్టి పంపలేకుండా ఉన్నారని, కనుక భవనాన్ని ఖాళీ చట్టంనుండి మినహాయింపకోరిరి అది సబబుగా తోచి ప్రభుత్వం వారు ఆ భవనాన్ని చట్టంనుండి మినహాయించిరి

ఇప్పుడు బొసొటోహోటలు వ్యాపారం ముగించిరని, ఇండియాను ఎక్సు ప్రెసు పత్రిక యింకో భవనంలోని అచటనుండి వెలువడుచున్నదని తెలిసెను కనుక సదరు భవనాన్ని చట్టంనుండి మినహాయించవలసిన అవసరం తీరిపోయింది కనుక, ప్రాత ఉత్తరువు రద్దుచేయబడినది

జులై నెలలో కాంగ్రెస్ మహాసభ

కోయంబత్తూరు, మార్చి 14 కోయంబత్తూరు తాలూకా కాంగ్రెసు ప్రచారకుల సభయందు నిన్న పెరూరులో శ్రీ కామరాజనాడార్ గారు ప్రసంగించుచు, వచ్చే కాంగ్రెసు మహాసభ జూలయిలో జరుగగలదనియు, కాంగ్రెసు పంచాయతీలకు సంఘాలకు జూను ఆఖరులోగా ఎన్నికలు జరుగగలదనియు చెప్పిరి

పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతికూల ధోరణి

బార్డోలాయ్ హెచ్చరిక

షిల్లాంగ్, మార్చి 14 గవర్నరు ప్రారంభోపన్యాసంమీద జరిగిన చర్చను ముగింపుచేస్తూ, అస్సాం ప్రధానమంత్రి గోపీనాథ్ బార్డోలాయ్ శాసనసభలో ఈ విధంగా ప్రసంగించాడు - "అస్సాం ఈ భారతదేశానికి అంతరంతర ప్రతికూలమైన విధానాలను పాకిస్థాన్ అవలంబిస్తున్నది పాకిస్థాన్ రాజ్యాంగం ఇంతవరకు తయారుకాలేదు అల్పసంఖ్యాక వర్గాలకు హక్కులు ఏం మిగులుతవో వారి గతి ఏమవుతుందో అంతా అయోమయంగా భయానకంగా ఉన్నది. పాకిస్థాన్‌లోని పరిస్థితులకు తాళలేక లక్షలాదిగా హిందువులు కాందిశీకులై వస్తున్నారు అంతరధినివేళ ఒడంబడికలను పాటించక పోవడమేగాక, ఆర్థికంగాను రాజకీయంగాను పొరుగునఉన్న ప్రాంతాలమీద తూర్పు పాకిస్థాన్ ఒత్తిడి తీసుకొని వస్తోంది."

దొంగసారా బట్టీలపై దాడి

ప్రొద్దుటూరు, మార్చి 13 జమ్మలమడుగు డెప్యూటీ మద్యనిషేధ అధికారి వి. కృష్ణారెడ్డిగారు, అసిస్టెంటు అధికారి కె వెంకటస్వామిగారు, వారి సిబ్బంది సహాయంతో నిన్న ఉదయం అరకట్టమల గ్రామంపై దాడిచేశారు ఈ గ్రామం యీ తాలూకాలో దొంగసారా కాచడానికి ప్రసిద్ధి కెక్కింది అక్కడ బట్టీలన్నీ పట్టుకుని 75 కుండలు, 300 గాలనుల పుల్లకల్లు, 4 గాలనుల సారాయి పట్టుకున్నారు

అరుగురిని అరెస్టుచేసి మజిస్ట్రేటు యొద్దకు తీసికొనివచ్చి రిమాండులో ఉంచారు

ఈ కేంద్రంలో యింతపెద్దదాడి జరగడం యిదే మొదటిసారి

గజదొంగ పట్టుబడ్డాడు

5 కేసులలో సంబంధం ఉండి, రెండు సంవత్సరాలనుంచి పట్టుబడని రాగలచిన్న నాగడు అనే గజదొంగని యీ పట్టణ సబ్ ఇన్స్పెక్టరుగారు 11 వ తేదీరాత్రి అరెస్టుచేశారు విచారణ జరుగుతోంది (స్వ. వి)

సమితిలో చైనా ప్రాతినిధ్య సమస్య

ట్రిగ్వీలీపై సియాంగ్ విమర్శ

లేక్‌సక్సెస్, మార్చి 14 చైనా ప్రాతినిధ్య సమస్య విషయమై సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ ఇటీవల ప్రకటించిన నివేదికల్లో సమితి కార్యాలయం నిష్పక్షపాతంగా వ్యవహరించటంలేదేమోనన్న సందేహం బయలుదేరిందని కొమింటాంగ్ చైనా ప్రతినిధి డా॥ సియాంగ్ నేడు ట్రిగ్వీలీకి వ్రాసిన లేఖలో విమర్శించాడు

ట్రిగ్వీలీ తన నివేదికలో "చైనాలో నిజంగా అధికారం ఎవరికి ఉన్నదో నిర్ణయించటమన్నది ఒక్కటే చైనా ప్రాతినిధ్య సమస్యను పరిష్కరించగలదు" అని అన్నాడు ఈ నివేదికపట్ల కొమింటాంగ్ ప్రభుత్వ నిరసనను డా॥ సియాంగ్ తన లేఖలో తెలియజేశాడు

కొమింటాంగ్ చైనా ఇంకా అనేక రంగాల్లో ప్రతిఘటిస్తున్నదనీ, అందులో విశ్వరాజ్య సమితి జోక్యటనీ సియాంగ్ తన లేఖలో ఉద్ఘాటించాడు

నవభారత నిర్మాణం

మైసూరు రాజప్రముఖ్ హర్షం

బెంగుళూరు, మార్చి 15 మైసూరు రాజప్రముఖుడు మహారాజా కాపనపత్ర బడ్జెటు సమావేశములో సువ్యవస్థీకరించుచు 500 పెచ్చిల్ల సంస్థానముల ఐక్యతకు సంతోషము వెలిబుచ్చిరి ఇందుకు కారణభూతులైన భారతమహాజాతులను, భారతప్రజలను ఆయనప్రసంశించెను ఈ సమైక్యతకు మైసూరు గూడ తోడ్పడవని ఆయన చెప్పుచు యిందువల్ల యావత్ భారతదేశమునకు వివిధ రాష్ట్రములకు, సంస్థానములకు శాంతి, అభివృద్ధి చేకూరునని ఆశించెను మైసూరు భారతదేశములో అంతర్భాగముగా నున్నందుకు మైసూరు గర్వించుచుండెనని భారతదేశములో మైసూరు ఆర్థికసమైక్యము విషయమై రాజప్రముఖుడు ప్రస్తావించుచు యిందు విషయమై మైసూరు ప్రభుత్వము భారత ప్రభుత్వముతో చేసికొన్న ఒప్పందము యొక్క వివరాలు శాసనసభ యెదుట త్వరలో పెడుతుననిరి తక్కువజనాభిక సంస్థానములకు ప్రత్యేక మైనదని ఆయన చెప్పెను బడ్జెటు రచనా సిద్ధాంతములు భిన్నమైనవిగా నున్నవనీ ఖర్చు ఆదాయంకంటె తక్కువగా చేయబడుతున్నదని మైసూరు మహారాజు చెప్పెను

పి. సి. జోషీ మురా

లక్నో, మార్చి 15

పి సి జోషీ మరణానికి చెందిన కమ్యూనిస్టులను విడుదల చేయవలసిందని కేంద్ర ప్రభుత్వం తమకు ఉత్తర్వుగాని సలహాగాని ఏదీ పంపలేదని యూ పి పోలీసు శాఖామంత్రి అన్నాడు

లాయక్ ఆలీ పరారీపై హైద్రాబాద్ కాంగ్రెస్‌ప్రముఖులతో వి.పి.మీనన్ గారి చర్చ: నవాబుతో గోష్ఠి

హైద్రాబాద్, మార్చి 15 భారత ప్రభుత్వ సంస్థానశాఖ కార్యదర్శి వి పి మీనన్ నేటి ఉదయం హైద్రాబాద్ రాజప్రముఖ్ నిజాముని కలుసుకొన్నాడని తెలుస్తున్నది ఈ సందర్భంలో హైద్రాబాద్ ప్రధాన మంత్రి ఎం కె వెల్లోడీకూడ హాజరై ఉన్నారు సమావేశం దాదాపు 20 నిమిషాలు జరిగింది

హైద్రాబాద్ సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు దిగంబరరావుబిందూ, బూర్గుల రామకృష్ణరావుతో కలసి పానుమంతి భవనంలో మీనన్‌గారిని కలుసుకొన్నారు లాయక్ ఆలీ పరారీ అనంతరం సంస్థానంలో ఉద్భవించిన పరిస్థితులనుగురించి మీనన్ సంస్థాన కాంగ్రెస్ నాయకులతో చర్చించినట్లు తెలుస్తున్నది

బిందూ, రామకృష్ణరావుగార్లు సంస్థానంలో స్థానిక సంస్థలను ముఖ్యంగా హైద్రాబాద్, సికింద్రాబాద్ మునిసిపాలిటీలను ప్రజాపక్షంకంచేసే విషయమై చర్చించినట్లుకూడ తెలుస్తున్నది హైద్రాబాద్, సికింద్రాబాద్ మునిసిపాలిటీలకు బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌కు ఉన్న హక్కులు, అధికారాలు కలుగజేస్తూ త్వరలో ఒక శాసనం చెయ్యబడుతుందని భావింపబడుతున్నది

హైద్రాబాద్, సికింద్రాబాద్ మునిసిపాలిటీలలో సభ్యుల సంఖ్యలు యిటీవల 60, 28 కి పెంచబడింది త్వరలోనే యీ రెంటికీ వయోజన ఎన్నికల పద్ధతిమీద ఎన్నికలు జరుగనున్నవి.

ప్లానింగ్ కమిషన్ పరిశీలించే సమస్యలు: లక్ష్యాలు

భారతప్రభుత్వ గెజెట్‌లో ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి 15 ప్లానింగ్ కమీషన్ పరిశీలించవలసిన సమస్యలు, సాధించవలసిన లక్ష్యములు, కమీషన్ శిఫార్సులను అమలుజరుపుటకు అనుసరించే పద్ధతులు తెలియజేస్తూ భారతప్రభుత్వం యీవేళ ఒక తీర్మానాన్ని అసాధారణ గెజెట్‌లో ప్రకటించింది

రాజ్యాంగంలో పేర్కొనబడిన భారతీయ ప్రాతిపదిక స్వత్వములు, ప్రభుత్వ విధాన సూత్రములు, దేశ సహజసంపదను సమర్థంగా వినియోగ పరచుటద్వారా ప్రజాజీవన ప్రమాణాన్ని అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం పెట్టుకొన్న లక్ష్యము ఉద్యోగములలోనూ, ప్రజాసేవలోనూ, సర్వులకూ సమానావకాశములు కల్పించుటలో ప్రభుత్వ నిశ్చయము, యీ మొదలగునవి తీర్మానంలో ఉపహరింపబడినవి

ఈలక్ష్యములను సాధించుటకు ప్లానింగ్ కమీషన్ యీదిగువ పేర్కొనిన పనులు చేయవలసినదిగా ఆదేశ మివ్వడమైనది

(1) దేశంలో లభించేయుడివస్తు సంపద, పెట్టుబడి అంగబలము, సాంకేతిక నిబ్బందియంతో అంచనా వేయాలి వీటిలో యెదెకా దేశావసరాలకు తగినంతగా లేకపోతే, ఆధారతను ధృతిచేయడానికి గల మార్గాలను అన్వేషించాలి

(2) దేశసాధన సంపత్తిని, విశేష పారుగ్యంతో, ఎసుదుదిసుదు లేకుండా సమంగా వినియోగించుటకు ఒక ప్రణాళికను తయారుచేయాలి

(3) ఏయేవాటికి ముందుగా ప్రాధాన్యం యివ్వాలో నిర్ణయించి సమీపదట, యీ ప్రణాళికను ఎన్ని ఘట్టాలలో అమలుపరచాలో యేయే ఘట్టంలో, ఎంత సాధనసంపదను వినియోగించాలో తెలియజేయాలి

(4) దేశ ఆర్థికాభివృద్ధికి అంతరాయములు కలగకుండా ఉన్న వేమిటో తెలియజేస్తూ ప్రస్తుత సాంఘిక రాజకీయ వాతావరణంలో ఈ ప్రణాళికను జయప్రదంగా అమలు జరుపుటకు అవసరమైన పరిస్థితులను నిర్ణయించాలి

(5) ప్రతిఘట్టంలోనూ, యీ ప్రణాళికను సమగ్రంగా అమలుజరుపుటకు యేరకమైన నిర్వహణ సాధన అవసరమో నిర్ణయించాలి

(6) ఈ ప్రణాళికను అమలు ప్రతిఘట్టంలో ఎంత అభివృద్ధి సాధింపబడిందో ఎప్పటికప్పుడు తెలియపరుస్తూ ఉండాలి. ఎప్పటికప్పుడు అవసరాన్నిబట్టి విధానంలోనూ అవలంబించే చర్యలలోనూ యేయే మార్పులు అవసరమో శిఫార్సు చేయాలి

(7) కమీషన్ తనకు వప్పగింతపెట్టిన పనులను సులభంగా నిర్వహించడానికి వీలుగాగాని లేదా, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను, ప్రభుత్వవిధానాలను, అవలంబించే చర్యలను, నిర్మాణ కార్యక్రమాలను, వీటన్నింటిని పరిశీలించినమీదటగాని లేదా కేంద్రప్రభుత్వముగాని లేక రాష్ట్రప్రభుత్వాలు, సలహానిమిత్తం తనకు నిర్దేశించిన ప్రత్యేక సమస్యలను, పరిశీలించినప్పుడుగాని, శాశ్వతమైన అనుబంధపూర్వకంగా, యేయే శిఫార్సులు అవసరమో వాటిని కమీషన్ చేయాలి

ఈ ప్లానింగు కమీషన్ తన శిఫార్సులను కేంద్రమంత్రి వర్గానికి నివేదిస్తుంది కేంద్రప్రభుత్వ శాఖలతోను రాష్ట్రప్రభుత్వాలతోనూ సహకరించి పని చేస్తుంది

కమీషన్ నిర్ణయాలను అమలుజరిపే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది. రాష్ట్రప్రభుత్వాలు, కమీషన్ కృషిలో సంపూర్ణంగా సహాయ పడగలవని భారత ప్రభుత్వం విశ్వసిస్తున్నది ప్లానింగ్ కమీషన్ కృషివర్ధన పోషణంగా, జాతీయ జీవితంలో వివిధ తరగతులకు చెందిన ప్రజలభవిష్యత్ యోగక్షేమములలో యీ నిర్దష్టమైన మార్పు కల్గుతుంది కమీషన్ యెంతవరకు కృతకృత్యం కాగలదు అన్న విషయం, అది ఎంతవరకు అన్నితరగతుల ప్రజల సహకారం సాధించగలదో దానిపై ఆధార ఉంటుంది కమీషన్ తన పనిని నిర్వహించుటలో, అన్నితరగతుల ప్రజల సహకారముగా, ముఖ్యంగా పారిశ్రామికుల, కార్మికుల సహకారాన్ని విశేషంగా పొందగలదని ప్రభుత్వం ఆశిస్తున్నది"

ఒక ప్రణాళిక నిర్మించుకొని దాని ప్రకారం కట్టుదిట్టంగా దేశాభ్యుదయాన్ని సాధించుటకు కొలది సంవత్సరాలుగా ప్రభుత్వం చేసిన కృషి, తీర్మానంలో ప్రస్తావింపబడింది

భారత జాతీయ కాంగ్రెసు యేర్పాటు చేసిన శేషవల్ ప్లానింగ్ కమిటీ, 1947 యేర్పడిన ప్లానింగ్, డెవలప్‌మెంట్ శాఖ, 1946 లో నియోగింపబడిన ప్లానింగ్ సలహా సంఘము, యీ మొదలైనవన్నీ చేసిన కృషి గూడా తీర్మానంలో ఉదహరింపబడింది ప్లానింగ్ సలహాసంఘమును, భారత శాస్త్రీయ ప్రభుత్వం నియోగించింది ఈ సంఘమే, ప్లానింగ్ కమీషన్‌ను యేర్పాటుచేయవలసిందిగా సిఫార్సుచేసింది

కడచిన మూడేండ్లుగానూ, కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు, అభివృద్ధి స్కీములను తలపెట్టి ప్రారంభించినవి కాని, ఈ స్కీములను చక్కగా సమన్వయించగల మర్గమేదీ లేకపోవడం మూలంగాను, దేశంలో సాధనసంపత్తి ఎంతఉన్నదో సరిగా తెలియకపోవడం మూలంగా, యీ స్కీములు ముందుకు సాగలేకపోయినవి ఇదివరకు సంస్థానాలుగా ఉన్నటువంటి విభాగాలు, భారతీయ యూనియన్‌లో విలీనం కావడంవల్ల భారతదేశ వైదర్శిక స్వరూపంలోనూ, మార్పువచ్చింది సహజసంపదకు ఆర్థిక కాధారాలకు, అభివృద్ధికి అగత్యమైన పరిస్థితులను కార్తగా అంచనా వేయవలసిన అవసర మేర్పడింది యుద్ధసమయంలో సక్రమించిన ద్రవ్యోల్బణ పరిస్థితి అంతర్జాతీయ వ్యాపార లావాదేవీల చెల్లింపులలో యిబ్బందులు కరణార్థులుగా అనేక లక్షమందికాక దేశంలో ఆహార పదార్థాల కొరత, కొన్ని ముడిపదార్థుల పత్తి లు సరిగా లేకపోవడం వీటన్నింటివల్ల, దేశ ఆర్థిక పరిస్థితి చాలా గడ్డుగా తయారైనది కనుక దేశంలో లభించే సాధనసంపత్తి ఎంతో జాగ్రత్తగా అంచనా వేసి తెలుసుకొనుటకు, ఆర్థిక స్థితిగతులను వాస్తవదృష్టితో చూచి తెలుసుకొనుటకు సమగ్రమైన ప్రణాళిక అవసరమైనది దైనందిన పరిపాలనతో సంబంధంలేని ప్లానింగ్ కమీషన్ వీటన్నింటిని సాధించగలదు.

స్మాల్ కాజు కోర్టు శతవార్షికోత్సవం

కలకత్తా, మార్చి 15 ఈ నేల పశ్చిమ బెంగాలు గవర్నరు డా॥ కైలాసనాథ కట్జూ అధ్యక్షతన కలకత్తా స్మాల్ కాజ్ కోర్టు శతవార్షికోత్సవం జరిగింది

అగ్నిప్రమాదం

కలకత్తా, మార్చి 15 మంగళవారం నాడు జరిగిన అగ్నిప్రమాదంవల్ల కలకత్తా విశ్వవిద్యాలయపు అకౌంట్సు డిపార్టుమెంటు రికార్డులన్నీ తగలబడిపోయినవి

నిజాంపై బాంబు విసిరిన కేసు

ట్రిబ్యునల్ విచారించాలని కేస్కార్ విజ్ఞప్తి

హైద్రాబాద్, మార్చి 15 నిజాం నవాబుపై గత జనవరి 26న చేతిబాంబు విసిరినవాడని కేసు పెట్టబడిన, బి ఎ. కేస్కార్, ఈ కేసు విచారణను ప్రత్యేక న్యాయ విచారణ సంఘం చేపట్టవలసిందని ప్రస్తుతం కేసు విచారిస్తున్న మాజిస్ట్రేటు కాకాచంద్ సప్తాహ్ ఎదుట ఒక పిటీషన్ దాఖలు చేశాడు. పోలీసులు దీనికి రాజకీయ కారణాలు ఆరోపించారు గనుక, దీనిని ప్రత్యేక న్యాయ విచారణ సంఘం విచారించాలనీ ప్రభుత్వం ఖర్చులనిగాక కనుక దీనికొక్క సౌకర్యాలు కలిగించాలనీ అతడు కోరాడు

కేస్కార్ విజ్ఞప్తి హైకోర్టు ద్వారా ప్రభుత్వానికి సంబంధపరుచబడుతుందని తెలుస్తున్నది

కేసుహియరింగు మార్చి 29 కి వాయిదా వెయ్యబడింది

బిరతాబాద్‌లో కొట్లాట

హైద్రాబాద్, మార్చి 15 బిరతాబాద్‌లో గతరాత్రి కొట్లాటలు జరిగినవి ఈ సందర్భంలో 30 మందికి గాయములైనవి ఈ సమాచారం తెలియగానే ప్రధానమంత్రి ఎం. కె వెల్లోడీ, పోలీసు కమిషనరు ఎస్. ఎస్ రెడ్డి ఆ ప్రదేశానికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చారు అనేకమంది నూండాలు అరెస్టు చేయబడినారు.

హట్టీ బంగారు గనులు

సికింద్రాబాద్, మార్చి 15 హైద్రాబాద్ సంస్థానంలో గల అతి పురాతనమైన హట్టీ బంగారు గనులలో తవ్వి బంగారం లభ్యమవుచున్నది గత జనవరి మాసంలో 582 ఔన్సుల బంగారం అర్థమైనది. 1948 అక్టోబరు నుండి 1949 డిశంబరువరకు 15 మాసాలలోను మొత్తం 3542 ఔన్సులు, అనగా 9420 తులముల బంగారం యిక్కడ లభ్యమైనది.

సికంద్రాబాద్ మునిసిపల్ కార్మికుల సమ్మె నిర్ణయం

హైద్రాబాద్, మార్చి 15 సికింద్రాబాద్ మునిసిపాలిటీ కార్మికులు, నిన్న మహాసభలమై, మార్చి 17 లోగా హైద్రాబాద్-స్వీపింగు, పిడింగు విల్లు యజమానులు, పనిచేయని తొలిగించిన కార్మికులను తిరిగి తీసుకొని విల్లు నడపటం ప్రారంభించక పోయినట్లయితే, ఆ రోజు ఉదయం 6 గం నుండి 7 వరకు వైశాయింత్ర సమ్మె చేయుటకు నిర్ణయించారు

బర్మా అధ్యక్షుని పతి

న్యూఢిల్లీ, మార్చి 15 : బర్మా అధ్యక్షుని పతి మైంగ్డా ధమడ్డాగ ఈ నేల కలకత్తానుండి న్యూఢిల్లీ వచ్చింది

ఆంధ్రపత్రిక

వికృతిసంవత్సరాది సంచిక

మార్చి 19 న వెలువడుతున్నది.

ముఖ్యమైన కొన్నిరచనలు. వాని రచయితలు

భారతీయత్వం—	కెళ్ళపల్లి వెంకటశాస్త్రిగారు
ఆంధ్రుల సంగీతము—	కాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు
నన్నయభాష ఆంధ్రవాఙ్మయము—	నిడదవోలు వెంకటరావుగారు
పలిల సదనము—	శివశంకరశాస్త్రిగారు
పండిత రాయల సూర్యోపాసన—	మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు
భారతరాజ్యాంగము మౌలికమనిష్ఠాయి—	పండ్రంగి రాజేశ్వరరావుగారు
కవిత్రి కథనం—	మాచిరాజు దేవీప్రసాదుగారు
వీరశైవ వాఙ్మయము—	బందారు తమ్మయ్యగారు
అవతరించకనే అస్తమించిన ఆంధ్రరాష్ట్రం—	ఒక ఆంధ్రుడు
గ్రామజీవితం—	గా॥ కల్లూరి చంద్రమౌళిగారు
'ఏనోధి' భాషాసాహిత్య విలోకనం—	భళ్ళమారాయణ శ్రీశాస్త్రిగారు
తోమస్ బ్రిటనులో హెడ్రియన్‌గోడ—	టి యస్ రామచంద్రకవిగారు
జపీయ ఆర్థికాభ్యుదయం—	శ్రీ కృష్ణగారు
ఉన్నదీ, కోరుతున్నదీ (కాటిక)—	అనిశెట్టి సుబ్బారావుగారు
చలిజ్వరం (కథానిక)—	'కరుణపురూర్'
గాలివాన (కథానిక)—	పి గణపతి శాస్త్రిగారు
ఆశయసిద్ధి (కథానిక)—	'శ్రీపతి'
పోలాంపిల్లలు (కథానిక)—	మాధవపెద్ది గోపాలకృష్ణ గోఖలేగారు
సామాన్య వస్త్రము (కథానిక)—	గా॥ రెజవాడ గోపాలరెడ్డిగారు
ఉద్ధరింపు (కథానిక)—	కొడవటిగంటి కుటుంబరావుగారు

వెల రు. 2 లు మాత్రమే.

పోస్టుద్వారా పంపుటకు ప్యాకింగు, పోస్టేజీలకు అ. 8 లు అదనము.

మానేజరు,

ఆంధ్రపత్రిక.

పోస్టు బాక్సు 212 — మదరాసు

వెండి బంగారు వ్యాపారంలో స్పెక్యులేషన్ నిర్బంధాలు

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మత్తయ్ ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి 15 "వెండి,బంగారు వ్యాపారంలో స్పెక్యులేషన్‌ను పరిమితపరిచే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది" అని ఆర్థికమంత్రి డా॥ మత్తయ్ నేడు పార్లమెంటులో ప్రకటించాడు

పండిత మహిషి విహారీలాల్ భాగ్గవా అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ మత్తయ్ పై అంశాన్ని పల్లడించాడు అయితే లోహాల ధరలను కంట్రోలుచేసే విషయమై ప్రభుత్వ విధానం ఏమిటో వివరించటానికి మాత్రం ఆయన నిరాకరించాడు

"ఇండియాలో వెండి, బంగారం ధరలు అమెరికా, బ్రిటన్‌లలో కన్నా ఎక్కువగా ఉన్నవి స్పెక్యులేషన్ (జట్టీ వ్యాపారం)కల్ల వెండి, బంగారం ధరలు ఏ విధంగా మారినవో చెప్పటం కష్టం మిగిలిన అన్నివ్యాపారాల్లోవలె, ఇందులో కూడా, స్పెక్యులేషన్ వల్యంగా ఉంటే ధరలను తగ్గటపరచగలదు కాని పరుకు తగినంత లేనప్పుడు దానివల్ల ధరలు పెరుగుతవనే చెప్పాలి" అని ఆయన వివరించాడు

నిర్బంధాలు

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మత్తయ్ ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి 15 "వెండి,బంగారు వ్యాపారంలో స్పెక్యులేషన్‌ను పరిమితపరిచే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది" అని ఆర్థికమంత్

చిత్తూరు జిల్లా వ్యవసాయిక, పారిశ్రామిక వస్తు ప్రదర్శనలు

చిత్తూరులో

1-4-50 నుండి 15-4-50 వరకు

జరుగును

స్టాల్స్ సైజులు 10' × 10' రు 20/-
10' × 15' రు 30/-
10' × 30' రు 40/-

వలయువారు 20-3-50 లోగా పైకము కట్టి స్టాల్సు రిజర్వు చేసుకోవచ్చును

చిత్తూరు } వివరములకు
9-3-50 } కార్యదర్శి, చిత్తూరు జిల్లా రైతు కాంగ్రెస్ ప్రదర్శన సంఘము.

అమ్మకము

నవరుతో పనిచేయు ఒక సోడా ఫ్యాక్టరీ అవసరమైన మెషినరీలతో అమ్మబడును మంచి వ్యాపారం జరుగుతున్నది మద్రాసు పిటీలో అనుకూలమైన వ్యాపారస్థలములో నున్నది వివరములకు బాక్సు 5/452, C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు.

కావలెను

నెలకు 100/-లమంది రు 300/-ల వరకు సంపాదించదలచినవారు తీరికవేళలో పనిచేయుటకు ఏజంట్లుగా కావలెను వివరాలు, కాంపిల్సు ఉచితము Girson Knitting Works, Ludhiana

ఉబ్బసం మందు

చిత్రకోటహంసరాజ్ కొండమూలిక దీని 2-4-50 పార్టమివారు ఒక్కమోతాదు తీసుకుంటే ఉబ్బసం పరుగుపుతుంది కాబలు ఇంగ్లీషులో గాని హిందీలో గాని వ్రాయండి

MAHATMA TIYAGI BABA
Ansuiya Ashram Chitrakot (Banda) U P

కావలెను

భారత్ దేశ మంతటను శ్రేష్ఠమైన చేపల కోటింగు, మర్టింగు, రెడీమేడ్ దుస్తులకు ఏజంట్లు కావలెను వివరములకు పలిన అండ్ కో, పోస్టు పల్లిపున్న, వార్తు మలబారీ.

టెండరు

మద్రాసు, పెరియమెట్టులోని గవర్నమెంటు మెడికల్ స్టోర్ డిపో అవరణలో 1-4-50 నుండి 31-3-51 వరకు నిలవచేరు (1) ఆముదము పిట్టు (2) ఆముదం గింజల పొడి (3) బొగ్గుకణికలు (చల్లారినవి) కొని, తీసుకొనిపోవుటకు పీల్సు టెండర్లు కోరబడుచున్నవి టెండరు ఫారములు పైన తెలిపినవి తీసికొనిపోవు మరకులు, దరఖాస్తు మాద ఉచితముగా పొందవచ్చును టెండర్లు 28-3-50 తేది పగలు 12 గంటలవరకు తీసుకొనబడును.

డిప్యూటి అసిస్టెంటు డైరెక్టర్ జనరల్ (ఎం. ఎస్) గవర్నమెంటు మెడికల్ స్టోరు డిపో, జనరల్ హాస్పిటల్ రోడ్డు, పెరియమెట్టు, మద్రాసు 8

"నే నీ దేశస్తుడను"

కాలో విదేశపు రక్తం ఏమీ లేదు నాకు అందరూ తెలిసేందుకు అందరూ అందుకొనుటగా అందరిలోనూ అన్నిచోట్లా ఉంటున్నాను నన్ను తీసుకు వెళ్లండి మీ యింటికి మీ పిల్లలను ఆడిస్తాను నవ్విస్తాను. శరీరబలమూ బుద్ధిబలమూ గల వారినిగా చేస్తాను ఇరుగూ పొరుగూ మీ బిడ్డలను జాగ్రత్త మరిసేటట్టు చేస్తాను తుదకాలే మీ పిల్లలకూ నాకూ స్నేహాన్ని కలగజేయి గోయచున్నాను

ఇట్లు,
జె. డబ్ల్యు. డిపోవారి గ్రైస్ టానిక్,
వర్తకులకు విక్రయదారులు
వి యస్, నారాయణస్వామి H O కాకినాడ.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసుకోసం, మద్రాసు రాష్ట్రములోని బ్యాంకు బ్రాంచీలలోను ఇవ్వదగు 10 000/- ల అంతకు పైబడిన మొత్తములు మూడు నెలలమంది అరునెలలవరకు దిగువ వడ్డీ రేట్ల ప్రకారము తీసుకొనబడును —

3 నెలలకు సాలుకు సూటికి 2¼
4, 5 నెలలకు ,, ,, 2½
6 నెలకు ,, ,, 2¾

అటువంటి డిపాజిట్లు 30-9-1950 తేదీకి దాటి నిలవయుంచబడనీయవు

(బోర్డువారి ఆజ్ఞమేరకు)

ఎస్. గోపాల అయ్యర్,
కార్యదర్శి

మలయాలో బ్రిటిష్ బలాభివృద్ధి

దోపిడిదారులను పరిమార్చుటకు బాంబరు విమానాలు

సింగపూరు, మార్చి 14 మలయాలో దోపిడీలు చేయుచున్న దుండగులను పారద్రోలుటకొరకై ఇంగ్లాండునుంచి అదనంగా కొన్ని లింకను బాంబరు విమానాలు సింగపూరుకు పంపబడెను అచటి మెట్ట ప్రదేశములు కూడా వృద్ధిచేయబడును హాంకాంగునుండి ఘూర్కా పటాలమొకటి అచటకు రప్పించబడును

ఈ వార్త యిక్కడ సింగపూరులో ప్రకటింపబడినవారే దొంగ్ల వారులు కొందరు పెరాకపద్ద పోలీసు లారీని దారిలో అడ్డగించి తుపాకులు కాల్చి మార్గము పోలీసులు మరణించిరి

